DD9 వార్త
తెలుగు దినపత్రిక

www.dd9vartha.com | సంపుటి: 1 | సంచిక: 44 | సోమవారం, సెప్టెంబర్ 22, 2025 | పేజీలు: 05 | వెల: 3/-


## భారీ వర్షాలు.. జర జాగ్రత్త..!

- రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- వాతావరణ కేంద్రం వెల్లడించింది.



2లో..

## వరద బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ సర్కార్

- వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



2లో..



హైదరాబాదులో హాట్ టాపిక్ గా మారిన వర్టెక్స్ అక్రమ దందాల వ్యవహారం " వెలుగులోకి " వ(తె)స్తున్న క్రమంలో ఓ ప్రముఖ న్యూస్ ఛానల్ దాని అడ్డుకునేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తుంది. వర్టెక్స్ లో జరుగుతున్న అవినీతి బాగోతాలను బహిర్గతం తెచ్చే ప్రక్రియలో భాగంగా యూట్యూబ్ ఛానల్ చేస్తున్న ప్రయత్నాలను నిరోధించే దిశగా మరో ఛానల్ చేస్తున్న ప్రయత్నం తెలంగాణలో కారు పార్టీని మరో వివాదంలోకి నెట్టేలా చేసింది. ఓ న్యూస్ ఛానల్ లో వర్టెక్స్ అవినీతి బాగోతాన్ని వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై దుష్ప్రచారం చేసేలా గులాబీ న్యూస్ తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీని ఇరుకున పడేసేలా చేసింది. వర్మను వెనకేసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా గులాబీ న్యూస్ ఛానల్ కారు పార్టీ పరువును పరోక్షంగా తీసిందనే చెప్పాలి. వర్టెక్స్ వర్మ అక్రమాలపై జనంలో నిరసన వ్యక్తం అవుతున్న నేపథ్యంలోనే బిఆర్ఎస్ పార్టీ న్యూస్ ఛానల్ ఎందుకో వర్మ గారి కొమ్ము కాయడం తీవ్ర విమర్శకు దారితీస్తుంది. ఒక ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఈ ఛానల్ వర్టెక్స్ లో జరుగుతున్న అక్రమాలను మరింత వెలుగులోకి తెచ్చి అధికార పార్టీని ఇరకాటంలో పెట్టాల్సింది పోయి వర్టెక్స్ సంకనెక్కి కూర్చోవడం అనేక అనుమానాలకు దారి తీస్తుంది. ఇప్పటికే పార్టీ పరంగా కుటుంబ రాజకీయాల కారణంగా ఇరాకాటంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి రియల్ అక్రమాలకు వంత పాడుతున్నారనే అభిప్రాయాలు గులాబీ న్యూస్ కారణంగా ప్రజల్లో నెలకొన్నాయి.



# వర్టెక్స్ అక్రమాల వెనక బిఆర్ఎస్

- వత్తాసు పలుకుతున్న గులాబీ న్యూస్
- 'వెలుగు చూడనీయకుండా 'టీం' వర్క్





శేరిలింగంపల్లిలో మహిళా ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

DD9 వార్త

కర్మగాలి వర్మ ఫ్లాట్లు కొన్నారో..!

మీ బ్రతుకు బస్టాండే..

**డిడి9 వార్త పొలిటికల్ బ్యూరో**

పేదల భూములు లాక్కొని చెరువులను ఆక్రమించుకొని దళితులను మోసం చేసి భూ రికార్డులను తారుమారు చేసి అక్రమంగా వెంచర్లు వేస్తున్న వర్టెక్స్ వర్మకు తెలంగాణలోని ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ పార్టీ కొమ్ముకాస్తున్నట్లుగా ఆ పార్టీకి చెందిన గులాబీ ఛానలే వెలుగులోకి తేవడం కారు పార్టీని సరికొత్త వివాదంలోకి నెట్టేసింది. గులాబీ పెద్దలను డిఫెన్స్ లో పడేసేలా ఆ పార్టీకే చెందిన న్యూస్ ఛానల్ అత్యుత్సాహం ఇప్పుడు కారును రివర్స్ గేర్ లో పడేసినట్లుగా స్పష్టం అవుతుంది.

వర్టెక్స్ వర్మ.. రియల్ ఎస్టేట్లో అడ్డగోలు దందాలను అవినీతి మార్గాలను పరిచయం చేసిన ఘనుడు. ప్రభుత్వ భూములైన పేదల భూములైన అసైన్డ్ భూములైన చెరువులైన కబ్జాలు చేసి కట్టడాలు చేపట్టడంలో ఆయన్ని మించిన ముదురు ఎవరు ఉండరు. తనవి కాకున్నా తనవి అన్నట్లుగా అవినీతి అధికారులతో రికార్డులను సృష్టించి అక్రమాలకు తెగబడుతున్న వర్మ గారి అవినీతి సామ్రాజ్యాన్ని వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై ఆయన విషం చిమ్ముతున్నాడు. తన అడుగులకు మడుగులు ఒత్తే గులాబీ పార్టీ కి చెందిన న్యూస్ ఛానల్ ను తన జేబులో రుమాళ్లా మాదిరిగా వాడుకుంటూ తనకు వ్యతిరేకంగా తన అక్రమాలను బహిర్గతం చేస్తున్న జర్నలిస్టును టార్గెట్ చేస్తూ ఆ న్యూస్ ఛానల్ లో కథనాలను ప్రసారం చేయిస్తాడు. అక్రమాలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులు వర్మను కోట్లలో డిమాండ్ చేస్తున్నట్లుగా ఇటీవల గులాబీ న్యూస్ ఛానల్ ప్రచారం చేసిన నేపథ్యంలో చానల్స్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన న్యూస్ ఛానల్ చేసిన ప్రచారాన్ని నిరూపించాలంటూ డిజిటల్ మీడియా జర్నలిస్టులు బహిరంగంగానే సవాలు విసరడం అటు బిఆర్ఎస్ పార్టీని ఇటు ఆ పార్టీకి సంబంధించిన ఛానల్ ని ఇరకాటంలో పడేశాయి.

### వర్టెక్స్ జేబులో గులాబీ ఛానల్

అవినీతి గద్దలా భూ కబ్జాలకు పాల్పడుతున్న వర్మ దందాలను కొమ్ముకాసే దిశగా గులాబీ ఛానల్ వ్యవహరిస్తుందంటూ మీడియా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. వర్టెక్స్ వర్మకు వ్యతిరేకంగా ఓ ఛానల్లో న్యూస్ రాగానే వర్మ కన్నా ముందే గులాబీ న్యూస్ ఛానల్ భుజాల తడుముకొని వర్టెక్స్ కు వంతపడేసింది. వర్మకు వ్యతిరేకంగా వార్తలు చేసిన జర్నలిస్టుపై కలెక్షన్ల ఆరోపణలు చేస్తూ గులాబీ ఛానల్లో వచ్చిన కథనం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. భూ కబ్జాలకు పాల్పడి చెరువులను చరబట్టి రియల్ ఎస్టేట్ చేస్తున్న వర్మకు వ్యతిరేకంగా ఒక కథనం వస్తే ప్రధాన ప్రతిపక్షానికి చెందిన చానల్ గా మరిన్ని వివరాలతో వర్మ అక్రమాలను వెలుగులోకి తెచ్చి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేయాల్సిన గులాబీ ఛానల్ అందుకు విరుద్ధంగా వర్మ జేబులో రుమాల్ మాదిరిగా వ్యవహరించడం వెనక ఏదైనా భారీ ప్యాకేజీ ఉండవచ్చునని అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

### వర్మ వ్యవహారంపై బీఆర్ఎస్ వైఖరేంటి

పేదోడి కడుపు కొట్టు.. కోట్లల్లో కొల్లగొట్టు అనే నినాదంతో వర్టెక్స్ వర్మ చేస్తున్న అరాచకాలను వెలుగులోకి రానీయకుండా తమ పార్టీ ఛానల్ తొందరపడి కూసిన కూతలపై విమర్శల వ్యక్తం అవుతున్న నేపథ్యంలో బి ఆర్ ఎస్ పార్టీ పెద్దల వైఖరి పై ఇప్పుడు రాజకీయంగా చర్చలు సాగుతున్నాయి. వర్మ చెరువులను ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని చేస్తున్నారని వివాదాస్పద వెంచర్లను ప్రజలకు అంటగట్టి భవిష్యత్తులో వారికి ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని వస్తున్న ఆరోపణలపై ఒక ప్రధాన ప్రతిపక్ష బాధ్యునిగా కేటీఆర్ స్పందించాల్సిన అవసరం వచ్చేలా గులాబీ ఛానల్ చేసింది. వర్మ అక్రమాలను ప్రశ్నించిన జర్నలిస్టుని లక్ష్యంగా చేసుకొని గులాబీ మీడియా ఆగమాగం కావడం చర్చలకు దారి తీశాయి. బి ఆర్ ఎస్ పార్టీ సొంత చానల్లో అక్రమార్కులకు వంత పాడేలా కథనం రావడం వెనక బిఆర్ఎస్ పార్టీ పెద్దల హస్తం ఉందా అనే ప్రశ్నలకు అటు గులాబీ బాస్ ఇటు కేటీఆర్ సైతం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది. తమ పార్టీకి చెందిన చానలే వర్మకు దాసోహం ఉన్నట్లుగా వ్యవహరించడం లో పార్టీ పెద్దల ప్రమేయం పై అనుమానాల వ్యక్తం అవుతున్నాయి. మీడియాలో వర్మకు వ్యతిరేకంగా ఆయన అక్రమాలను వివరిస్తూ వచ్చిన కథనాలపై జనంలో సైతం సానుకూలమైన స్పందన వస్తోంది. ఈ క్రమంలోని గులాబీ ఛానల్ జనాభిప్రాయానికి వ్యతిరేకంగా వర్మకు కొమ్ము కాయడంపై సహజంగా నిరసనలు వ్యక్తం అయ్యాయి ఈ నిరసనలు ఒక్క ఛానల్ మీదే కాకుండా బిఆర్ఎస్ పార్టీపై కూడా వ్యక్తమయ్యే పరిస్థితి వచ్చింది. వర్మ దగ్గర జర్నలిస్ట్ డబ్బులు డిమాండ్ చేసినట్లుగా ఆధారాలు ఉంటే బయటపెట్టాలంటూ డిజిటల్ మీడియా సవాల్ విసురుతూ ఈ తతంగం వెనక టిఆర్ఎస్ పార్టీ హస్తం కూడా ఉన్నట్లు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కారు పార్టీని ప్రశ్నార్థకంలోకి నెట్టేసాయి ఇప్పటికే అనేక అంతర్గత సంక్షోపాల నడుమ కారు పార్టీలో కక్కలేని మింగలేని పరిస్థితులు నెలకొని ఉంటే తమ సొంత మీడియానే చేసిన అతి వ్యవహారం మరో కొత్త వివాదాల్లోకి నెట్టివేయడంతో గులాబీ పెద్దలు గుమ్మనంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది అయితే వర్టిక్స్ వ్యవహారంపై కేటీఆర్ వివరణ ఇవ్వాల్సిన అవసరం మాత్రం గులాబీ ఛానల్ తీసుకొచ్చింది.



## చంద్రుడిలాంటి కెసిఆర్‌కు మచ్చ తెచ్చారు..

- నిజం బయట పెట్టినందుకు కుటుంబం నుండి దూరం చేశారు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**సిద్దిపేట, సెప్టెంబర్ 21(డీడీ9 వార్త) :**

సిద్దిపేట గడ్డ ఎవరి అడ్డా కాదని..ఆంక్షలు పెట్టి రావద్దు అంటే 100 సార్లు వస్తానని, తల్లికి పిల్లను బాపిన వారి భరతం పడతా అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆదివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు

మిగతా 2లో..

## బతుకమ్మ ఎలా పుట్టింది?

- పూల జాతరగా, ప్రకృతి వేడుకగా తెలంగాణ నేల జరుపుకొనే అతిపెద్ద పండుగ బతుకమ్మ.
- హైందవ సంప్రదాయంలో ప్రతి వేడుక వెనుకా ఒక కథ ఉంటుంది.
- ప్రతి సంబురానికీ ఒక సందర్భం ఉంటుంది.
- అలాగే బతుకమ్మ పుట్టుక వెనుకా చాలా గాథలు ఉన్నాయి

2 లో..



# నీటి గుంటలో పడి ఇద్దరు చిన్నారుల మృతి

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో ఆంధ్ర ప్రభ



**కరీంనగర్ రూరల్, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):** మండలం బొమ్మకల్ లో ఘోర విషాదం చోటు చేసుకుంది. నీటి గుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందడం కలకలం రేపింది . పోలీసుల కథనం ప్రకారం..బొమ్మకల్ రోడ్డులో ఉన్న సత్యం సిమెంట్ పైపులు తయారు చెయూ ఫ్యాక్టరిలో బీహర్ రాష్ట్రానికి చెందిన కూలీ వర్కర్స్ గా పనిచేయుచున్న సహనీ బిట్టు కుమార్ కు ఇద్దరు మగపిల్లలు సంతానం కాగా అందులో పెద్దవాడు సత్యం కుమార్( 4) చిన్న కొడుకు, ఆర్వన్ కుమార్( 2) సం వయస్సు గల వారు ఫ్యాక్టరీ ఆవరణలో యున్న సిమెంటు పైపులు క్యూర్ అయ్యే వాటర్ ట్యాంకులో పిల్లలిద్దరు ఆడుకుంటూ వెళ్లి వ్యాటర్ ట్యాంకులో అకస్మాత్తుగా జారిపడిపోగా, కొద్దిసేపటి కి తన పిల్లల గురించి వారి తల్లి సుధాదేవి వెదుకుచుండగా చిన్నపిల్లవాడు ఆర్యన్ మేమార్ వాటర్ ట్యాంకులోని నీళ్ళలో పైకి తేలియాడుతు కనిపించాడు. వెంటనే చుట్టు పక్కన వారిని పిలవగా వారు చూసి పిల్లవాడిని పైకి తీసి పెద్ద కొడుకు సత్యం కుమార్ గురించి నీళ్ళలో వెతకగా ఆతడు కూడా అందులోనే కనబడగగా పైకితీసి చూడగా అప్పటికే ఇద్దరు పిల్లలు కడుపు ఉబ్బి ఉన్నవి. దీంతో ఇద్దరు పిల్లల పొట్టను ఒత్తి పట్టగా కొన్ని నీళ్ళు బయటకు వచ్చి కొన ఊపిరితో ఉండగా వెంటనే తండ్రి బిట్టుకుమార్ కు తెలిపి పిల్లలను తీసుకొని కరీంనగర్ లోని ఆదర్శ అసుపత్రికి తీసుకొని వెళ్ళగా ఇద్దరు పిల్లలు అప్పటికీ మృతి చెందినారని డాక్టర్లు చెప్పారు. ఈ సమాచారాన్ని అందుకున్న రూరల్ సీఐ నిరంజన్ సంఘటన స్థలాన్ని పరిగిలించి అనంతరం ఆసుపత్రిలో పిల్లల మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరుగుతుందని సీఐ తెలిపారు.

# భారీ వర్షాలు.. జర జాగ్రత్త..!

- రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు
- వాతావరణ కేంద్రం వెల్లడించింది.
- పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- రాబోయే 3 గంటల్లో తెలంగాణలో

**హైదరాబాద్, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో 3 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రంగారెడ్డి, యాదాద్రి, సూర్యాపేట, నల్లగొండ, వరంగల్, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

ఈ నెల 22న నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతారవణ శాఖ తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ నెల 25వ తేదీ నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఒక అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

తదుపరి ఆ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈ నెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు. ఈ వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27 నాటికి తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వివరించారు.

# వరద బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ సర్కార్: హరీశ్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్21(డిడీ9 వార్త ) :** వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావువిమర్శించారు. వానాకాలానికి ముందే నాలాలన్నీ శుభ్రం చేయాలని తెలిపారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో తలసాని శ్రీనివాస్ యాదవ్, కేటీఆర్ హైదరాబాద్ నగరంలో నాలాలన్నిటినీ క్లీన్ చేయించేవారని చెప్పారు. రేవంత్ రెడ్డి స్వయానా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉంటూ.. బస్తీలను పట్టించుకొక, నాలాలు శుభ్రం చేయకపోవడం వల్ల నాలాల నుంచి వరద వచ్చింది. హైదరాబాద్ సనత్‌నగర్‌లోని రాంగోపాల్‌పేట డివిజన్‌లో వరదలో మునిగిపోయిన పలు కాలనీలను పరిశీలించి, బాధితులకు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి హరీశ్ రావు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరద వల్ల ఇంట్లో ఉన్నటువంటి నిత్యావసర వస్తువులు కూడా కొట్టుకుపోయాయన్నారు. తినడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం కూడా వరద బాధితులకు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షాలకు హైదరాబాద్‌లో ఏడెనిమిది మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారన్నారు. వారి చావులకు కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని దుయ్యబట్టారు.

కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని, రేవంత్ రెడ్డి పూర్తిగా బరితెగించి మాట్లాడుతున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి కుర్చీ పరువు తీసేలా రేవంత్ ప్రవర్తిస్తున్నాడని చెప్పారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని వెల్లడించారు. బతుకమ్మ పండుగకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. పండుగ పూట గ్రామాల్లో చెత్త ఎత్తడానికి, ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవన్నారు. ఈ బతుకమ్మ పండుగ పూటైనా గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి, అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగను జరుపుకునేటట్టు చెయాలన్నారు.

# చాబహార్ పోర్టులో కార్యకలాపాలపై ఆంక్షలు

**వాషింగ్టన్,సెప్టెంబర్21(డిడీ9 వార్త ):** అణుకార్యక్రమాలతో ముందుకెళుతున్న ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకుం. అక్కడి చాబహార్ పోర్టులో కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్ సహా పలు దేశాలకు 2018లో ఇచ్చిన మినహాయింపులను రద్దు చేసేందుకు నిర్ణయించినట్టు- ప్రకటించిం. ఇరాన్ ఫ్రీడమ్ అండ్ కౌంటర్ ప్రొలిఫిరేషన్ యాక్ట్ (ఐఎఫ్‌సీఏ) కింద అప్పట్లో అమెరికా ఈ మినహాయింపులను ఇచ్చిం. దీని ప్రకారం, పోర్టు నిర్మాణం, ఇతర కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్ అనుమతి పొం. ఇరాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు- అమెరికా రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపిం. మినహాయింపుల రద్దు తరువాత ఇరాన్‌తో లావాదేవీలు జరిపే దేశాలపై ఐఎఫ్‌సీఏ కింద ఆంక్షలు ఫిస్తామని హెచ్చరించిం. ఇరాన్ మిలిటరీ కార్యకలాపాలకు నిధులందే అక్రమ మార్గాలన్నిటినీ మూసివేయడమే అమెరికా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొం. అఫ్ఘానిస్థాన్, సెంట్రల్ ఆసియా దేశాలకు చేరుకునేందుకు పాక్ మీదుగా ఉన్న మార్గానికి ప్రత్యామ్నాయంగా వాణిజ్య సముద్ర మార్గాన్ని భారత్ ఎంచుకున్న విషయం తెలిసిందే. ఇరాన్ మీదుగా అఎ÷-ఘానిస్థాన్, ఇతర సెంట్రల్ ఆసియా దేశాలకు చేరుకునేందుకు చాబహార్ పోర్టును అభివృద్ధి చేస్తోం మినహాయింపుల ఉపసంహారణతో భారత్‌కు చిక్కులు తప్పేలా లేవు. చాబహార్ పోర్టును 10 ఏళ్ల పాటు- నిర్వహించేందుకు భారత్ గతేడాది ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకుం. విదేశీ పోర్టు నిర్వహణకు సంబంధించి భారత్ కుదుర్చుకున్న తొలి అగ్రిమెంట్ ఇ. ఈ ఒప్పందం ప్రకారం ఇండియన్ పోర్ట్స్ గ్లోబల్ మి-టె-డ్ 120 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులకు సిద్ధమైంది. రష్యా, ఐరోపాతో భారత్‌ను అనుసంధానం చేసే మరో వాణిజ్య మార్గం నార్త్-సౌత్ కారిడార్‌ను చేరుకునేందుకు కూడా ఛాబహార్ పోర్టు ప్రధాన ద్వారం. అఫ్ఘానిస్థాన్ గోధుమలు, ఇతర సరుకులు ఇప్పటికే ఛాబహార్ పోర్టు ద్వారా భారత్‌కు చేరుకుంటున్నాయి.

# చంద్రుడిలాంటి కెసిఆర్‌కు మచ్చ తెచ్చారు..

*మొదటి పేజీ తరువాయి...*

తన స్వగ్రామం చింతమడకకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆమెకు డప్పు వైయిద్యాలతో స్వాగతం పలకగా ఆమె శివాలయంలో ప్రత్యేక పూజలను చేసి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఇంట్లో బతుకమ్మను పేర్చి రామాలయం ముందు ఉన్న గ్రౌండ్లో బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 2005 కు ముందు తాను ఎన్నోసార్లు గ్రామానికి వచ్చి వెళ్లే దానినని, ఆ తరువాత ఉద్యమంలో బిజీగా మారి ఇక్కడికి రాలేకపోయానని ఆనాటి నుండి ఈనాటి దాకా సిద్ధిపేటకు, చింతమడకకు రావాలంటే ఎన్నో ఆంక్షలు ఉన్నాయని అన్నారు. ఇదే చింతమడక గడ్డలో పుట్టిన కేసీఆర్ ఇక్కడి ప్రజల అండదండలతో ఈ ప్రాంతం ఇచ్చిన ఆత్మస్థైర్యంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. కానీ ఆయన చాటున అక్రమాలకు పాల్పడి చంద్రుడు లాంటి తన తండ్రికి మచ్చ తీసుకువచ్చారని ఆరోపించారు. ఆ విషయాన్ని తాను బయటపెట్టినందుకు కుటుంబంలో గొడవలు పెట్టి తల్లిని పిల్లను బాపారని, కచ్చితంగా వారి భరతం పడతానని అన్నారు. తాను సిద్ధిపేటకు, చింతమడకకు రాకుండా ఎన్నో ఆంక్షలు పెడుతున్నారని ఆంక్షలు పెడితే ఒక్కసారి కాదు వందసార్లు వచ్చి తన సత్తా చూపిస్తానని అన్నారు. తనకు చింతమడక జన్మభూమి అని, రానున్న రోజులు కర్మ భూమి కావచ్చని అన్నారు. దుఃఖం లో ఉన్న తనకు చింతమడక ప్రజలు ప్రేమను పంచారనీ, భవిష్యత్తులో అండగా నిలవాలని చెబుతూ కంటతడి పెట్టారు.







# బతుకమ్మ ఎలా పుట్టింది?

**హైదరాబాద్,సెప్టెంబర్21(డిడీ9 వార్త ):**

బతుకమ్మ ఎలా పుట్టింది? జానపదాలు, పురాణాలు చెబుతున్న విశేషాలు ఇవీ! పూల జాతరగా, ప్రకృతి వేడుకగా తెలంగాణ నేల జరుపుకొనే అతిపెద్ద పండుగ బతుకమ్మ.హైందవ సంప్రదాయంలో ప్రతి వేడుక వెనుకా ఒక కథ ఉంటుంది. ప్రతి సంబురానికీ ఒక సందర్భం ఉంటుంది. అలాగే బతుకమ్మ పుట్టుక వెనుకా చాలా గాథలు ఉన్నాయి. దాదాపు ప్రతి కథా ఒక స్త్రీ వ్యథ నుంచే పుట్టుకొచ్చింది. పూలను రాశిగా పేర్చి బతుకమ్మ ఆడే ఆచారం ఎప్పుడు పుట్టింది అన్నదానికి స్పష్టమైన ఆధారాలు లేకపోయినా, తెలంగాణ నేల మీద కనీసం పాతిక తరాలను చూసింది బతుకమ్మ. దేవీ పురాణంలోని మహిషాసురుని వృత్తాంతం.. జానపదానికి వచ్చేసరికి బతుకమ్మ కథల్లో భాగమైంది. అత్యంత బలశాలి అయిన మహిషాసురుణ్ని సంహరించే శక్తి ఒక్క గౌరీమాతకే ఉంటుంది. ఆ తల్లి ఉగ్ర రూపంతో మహిషుడితో తలపడి, ఆ రాక్షసుణ్ని వధించి మహిషాసుర మర్దినిగా పేరుగాంచింది. ఆ భీకర పోరాటం తర్వాత గౌరీదేవి అలసిసొలసి యోగనిద్రలోకి వెళ్లిపోతుంది. జగన్మాతను ఆ స్థితి నుంచి బయటికి తీసుకురావడానికి స్త్రీలంతా బతుకమ్మ పాటల రూపంలో వేడుకుంటారు. మగువల తొమ్మిది రోజుల ప్రార్థనలకు స్పందించి, గౌరీదేవి జాగృతమవుతుంది. అందరికీ ఆశీస్సులు అందిస్తుంది. ఆ తొమ్మిది రోజుల గౌరీ పూజలే.. అనంతర కాలంలో బతుకమ్మ పండుగగా ప్రసిద్ధి పొందాయని ఓ కథనం. పురాణాలలో గంగాగౌరీ సంవాదం సుప్రసిద్ధం. శివుడి తలకెక్కిన గంగను చూసి పార్వతీదేవి అసూయ పడుతుంది. అందరూ గంగనే పూజిస్తున్నారని తన తల్లితో చెప్పి ఆవేదన చెందుతుంది. గంగమీద నిన్ను పూలతెప్పలా తేలించి.. పూజించేలా చేస్తానని ఆ తల్లి మాటిస్తుంది. ఆ వాగ్దానమే బతుకమ్మ ఆచారంగా మారిందని, పూలతో బతుకమ్మను పేర్చి, పసుపుతో గౌరమ్మను చేసి.. ఆటపాటలతో కొలిచి, గంగలో వదిలేసే ఆచారం ఏర్పడిందని మరో ప్రచారం.

### ఒక్కేసి పువ్వేసి రాశిపడవేసి

రాశి గొలుతూ రావె రత్నాల గౌరీ పువ్వుల్ల గౌరి కొమ్మల్ల గౌరిపచ్చన్ని పాలవెల్లే గౌరమ్మ.. మీ ఇంటి కోడళ్లమే.అంటూ బతుకమ్మ ఆడుతారు పడతులు. ఈ ఆడపిల్లలు గౌరమ్మకు కోడళ్లంటే, గౌరమ్మ వీళ్ల పుట్టింటి ఆడపిల్ల అన్నది ఈ పదాల వరుసలోని భావన. నిజమే తెలంగాణ ప్రజలు మంగళగౌరిని తమ ఇంటి అమ్మాయే అనుకుంటారు. బతుకమ్మ పండుగ పుట్టుక వెనుకా ఇలాంటి కథలే కనిపిస్తాయి. వాటిలో మొదటగా దాదాపు వెయ్యేళ్ల క్రితం వేములవాడ రాజరాజేశ్వరుడి ఆలయానికి సంబంధించిన కథలోకి వెళ్లాలి. సుమారు



వెయ్యి సంవత్సరాల క్రితం తెలంగాణ ప్రాంతం కల్యాణి చాళుక్యుల పాలనలో ఉండేది. వేములవాడ చాళుక్యులు వీరికి సామంతులుగా ఉన్నారు. ఆ సమయంలో కల్యాణి చాళుక్యులకు, చోళులకు మధ్య యుద్ధం జరిగింది. ఇందులో వేములవాడ చాళుక్యులు కల్యాణి చాళుక్యుల పక్షం వహించారు. అప్పటికే వేములవాడ రాజరాజేశ్వర ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. ఆ సమయంలో చోళ చక్రవర్తి రాజరాజు కుమారుడు రాజేంద్ర చోళుడు ఈ ఆలయంలోని భారీ శివలింగాల్ని పెకలించి తీసుకెళ్లి తండ్రికి బహుమతిగా ఇచ్చాడట. ఇక్కడి బృహదమ్మ (పార్వతి) నుంచి బృహదీశ్వరుడిని వేరుచేయడంతో తెలంగాణ ప్రజలు నొచ్చుకున్నారు. ఆమెకు సాంత్వన చేకూర్చేందుకు శివలింగాకృతిలో గౌరీదేవి రూపంగా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటలు ఆడారట. ఈ ఘటనకు గుర్తుగా ప్రతి ఏడాదీ ఇలా చేస్తున్నారని కథ. బృహదమ్మ (గొప్పది)నే జన వ్యవహారంలో 'బతుకమ్మ'గా మారిందని అంటారు.

### బృహదీశ్వరమ్మే.. బతుకమ్మ

దక్షిణ కాశీగా సుప్రసిద్ధమైన వేములవాడలోని రాజరాజేశ్వరస్వామి దేవాలయం ఎనిమిదో శతాబ్దంలో నిర్మితమైంది. ఈ దేవాలయాన్ని లేంబాలవాటిక అని, భాస్కర క్షేత్రమని, హరిహర క్షేత్రమనీ అంటారు. ఈ దేవాలయంలో పార్వతి, రాజరాజేశ్వరీ సమేతుడైన శివుడు మహాలింగ రూపంలో దర్శనమిస్తారు. ఈ దేవాలయం గురించి భవిష్య పురాణంలోనూ ప్రస్తావన ఉంది. అర్జునుడి మనుమడైన నరేంద్రుడు అనుకోకుండా ఓ ముని చావుకు కారణం అవుతాడు. ఆ దోషాన్ని నివృత్తి చేసుకోవడానికి ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లు ఐతిహ్యం. ఈ దేవాలయాన్ని వేములవాడ చాళుక్య రాజు విక్రమాదిత్య యుద్ధమల్లుని మనుమడు మొదటి నరసింహుడు నిర్మించాడు. ఇతనికి రాజాదిత్య అనే బిరుదు ఉండేది. ఆ పేరుతోనే రాజరాజేశ్వర దేవాలయం అనే పేరు వచ్చింది.

తమిళనాడును పరిపాలించే రాజరాజచోళుడి తండ్రి రెండవ పరాంతక సుందర చోళుడు రాష్ట్రకూటుల నుంచి తనను కాపాడమని పరమేశ్వరుడిని వేడుకుంటాడు. ఆ భక్తితోనే తన కుమారుడికి రాజరాజు అని నామకరణం చేస్తాడు. రాజరాజు కూడా రాజరాజేశ్వరుడి భక్తుడే. అంతలోనే, రాజరాజచోళుడి కొడుకు రాజేంద్ర చోళుడు ఈ ప్రాంతంపై దాడి చేసి.. రాజరాజేశ్వర ఆలయంలోని విగ్రహాన్ని పెకలించి తీసుకెళ్లి తన తండ్రికి కానుకగా ఇస్తాడు. ఆ స్వామిని ప్రతిష్ఠించడం కోసమే రాజరాజు తంజావూరులో బృహదీశ్వరాలయాన్ని నిర్మించాడని అంటారు. దేవాలయ నిర్మాణానికి చాళుక్యుల నుంచి కప్పంగా వసూలు చేసిన సొమ్మునే వినియోగించాడు. ఆ తర్వాత చాళుక్యులు రాజరాజేశ్వర ఆలయంలో పునఃప్రతిష్ఠించిన మూర్తికి, బృహదీశ్వరాలయంలోని శివలింగానికి అనేక పోలికలు కనిపిస్తాయి. ఆ సంఘటనతో కల్యాణి చాళుక్యులు, రాజ్య ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. శివుడికి (బృహదీశ్వరుడు) దూరమైన ఒంటరి పార్వతిని (బృహదీశ్వరమ్మను) వారు చూడలేకపోయారు. పసుపుతో గౌరమ్మను చేసి, తొమ్మిదిరోజులు పువ్వులతో బతుకమ్మను పేర్చి, శివుడు లేని పార్వతి గురించి పాటలు పాడుతూ, పూజించి శివుడి దగ్గరికి వెళ్లిరమ్మంటూ నీళ్లలో వదులుతారు. అదే అనంతర కాలంలో తెలంగాణ ప్రజల బతుకమ్మ ఆచారంగా మారిందని ఓ విశ్లేషణ.

### దుర్గాదేవి మూర్ఛిల్లితే

మహిషాసురుడిని సంహరించిన దుర్గాదేవి అలసిపోయి మూర్ఛిల్లిందట. అప్పుడు ఆమెను మేలుకొలిపేందుకు దేవుళ్లంతా పూలగౌరమ్మను పేర్చి పాటలు పాడారట. బతుకమ్మా బతుకమ్మా అంటూ వేడుకున్నారట. ఇది జరిగింది దసరా నవరాత్రుల్లోనేననీ, అప్పటినుంచీ అమ్మ విజయానికి గుర్తుగా బతుకమ్మ వేడుక చేసుకుంటున్నారనీ మరో కథనం.

### బతికివచ్చిన రాజు కూతురు

పూర్వం తెలంగాణ ప్రాంతాన్ని పాలించే ఒక రాజుకు ఏడుగురు కొడుకులు, ఒక్కతే కూతురు. ఆమె పెళ్లి చేసి తల్లిదండ్రులు కాశీయాత్రకు వెళతారు. ఈ మధ్యకాలంలో కూతురు పుట్టింటికి వస్తుంది. ఆమె కొద్దిరోజులు అక్కడే ఉండవలసి వస్తుంది. అవి దసరా రోజులు. అనుకోకుండా రావడంతో ఆమె దగ్గర పండుగకు సరిపడే చీరలూ, నగలూ లేవు. అందుకే పండుగకు పెట్టుకోవడానికి కాళ్ల కడియాలూ, పట్టుచీరా అడుగుతుంది. మొదటి ఆరుగురు వదినలూ ఏవో కారణాలు చెప్పి తప్పించుకుంటారు. చివరి వదిన మాత్రం తీసుకున్న కడియాలు సొట్టపోయినా, చీర చిరిగిపోయినా బాగుండదని హెచ్చరిస్తుంది. కానీ పండుగ సమయంలో ఆటలాడటంతో కడియాలు సొట్టబోయి, వాటికి తగులుకుని చీర చిరిగిపోతుంది. భర్తతో కొట్లాడి సొంత అన్నతోనే ఆడపడుచును చంపిస్తుంది చిన్నవదిన. చివరికి ఆమె చనిపోయిన చోట అందమైన కొలను ఏర్పడుతుంది. కాశీ నుంచి తిరిగివచ్చిన తల్లిదండ్రులు అందులో తామరను కోయబోతే ముట్టుకోవద్దని కూతురి గొంతు వినిపిస్తుంది. ఈ కథలను చిలుకా గోరింకలుగా మారిన ఆమె కళ్లు భర్తకు చెబుతాయి. ఆ రాజ్యపు ఆడపిల్లలంతా పదిరోజులు పూలగౌరిని పేర్చి ఆ కొలనులో వదిలితే చివరి రోజు పదహారేళ్ల బాలాకుమారిగా తిరిగి వస్తానని పలుకుతుంది తామర. అలా దసరా పండుగ సమయంలో ఆడబిడ్డ బతికివచ్చిన గుర్తుగా ఇప్పటికీ బతుకమ్మను పేర్చుకుంటున్నారని ప్రాచుర్యంలో ఉన్న ఒక గాథ.

### ధర్మాంగదుడి కూతురుగా

దక్షిణ భారతదేశానికి చెందిన చోళ రాజ్యానికి రాజు ధర్మాంగదుడు. ఆయనకు పుట్టిన వందమంది కుమారులు యుద్ధంలో చనిపోతే శ్రీమహాలక్ష్మి కోసం భార్యాభర్తలిద్దరూ తపస్సు చేసి ఆమె అనుగ్రహం పొందుతారు. సిరుల తల్లి వాళ్ల కడుపున పుడుతుంది. చిన్నతనంలో ఎన్నో గండాలను దాటి, మహిమలు చూపిస్తుంది. అందుకే ఆమె చల్లగా ఉండాలని బతుకమ్మా అని పిలిచేవాళ్లనీ, లక్ష్మీదేవి అంశ కాబట్టి ఆమెకు పూజలు చేసేవారన్నది తెలంగాణలో ధర్మాంగదుడి కథగా పాటల రూపంలో ప్రాచుర్యంలో ఉన్న మరో కథనం. నిజాం నవాబుల కాలంలో అధికారుల దాష్టీకానికి బలైపోయిన ఆడపిల్లల గుర్తుగా వాళ్లను తలుచుకుంటూ, ఇలాంటి కష్టం మరెవరికీ రాకుండా చూడమంటూ గౌరీదేవిని ఇలా బతుకమ్మగా పూజిస్తున్నారన్నది చరిత్రకారులు చెబుతున్న ఇంకో కథనం.

### కాపుబిడ్డ కథ

కాపు దంపతులకు ఏడుగురు సంతానం పుడితే ఒక ఆడపిల్ల బతుకుతుంది. ఆమెకు బతుకమ్మ అనే పేరు పెడతారు. ఆ తర్వాత అబ్బాయి పుడతాడు. ఇద్దరికీ పెళ్లిళ్లు అవుతాయి. ఒకసారి వదినా మరదళ్లు చెరువుగట్టున స్నానం చేసి వస్తారు. అప్పుడు ఒకరి చీరను మరొకరు ధరిస్తారు. ఈ విషయంలో మాటామాటా రావడంతో ఆడబిడ్డను చంపేసి, చెరువుగట్టునే పాతి పెడుతుంది మరదలు. ఆ ప్రాంతంలో తంగేడు విరగబూసిందట. తన బాధను భర్తకు కలలో కనిపించి చెప్పిందట బతుకమ్మ. అప్పటినుంచి ఆమె గుర్తుగా తంగేడుపూలతో బతుకమ్మను పేర్చి పండుగ చేశారట.







# వేద పండితులు భాను శర్మకు ఎమ్మెల్సీ పరామర్శ

రంగారెడ్డి, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

షాద్ నగర్ పట్టణ ప్రముఖ వేద పండితులు భాను శర్మ ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యతో బాధ పడుతూ వైద్యం పూర్తి చేయించుకున్న అనంతరం పట్టణంలోని సాయిబాబా కాలనిలోని భాను శర్మ గారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెసలుసుకుని పలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్, పట్టణ మాజీ కౌన్సిలర్స్ మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు, నాయకులు శ్రీకాంత్ గౌడ్ జయంత్ రెడ్డి,ఎస్.పి శివ, మాధవరెడ్డి,సాయి ప్రసాద్ రెడ్డి,దినేష్ సాగర్,అమర్నాథ్ రెడ్డి,నరేష్,అభిలాష్, శ్రీను ,మధు,బండారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే విజన్నపై అసత్య ప్రచారాలు చేస్తే సహించం

- వంద కోట్లకు పైగా నిధులు మండలానికి ఇచ్చిన ఎమ్మెల్యే విజ్జన్న
- మల్యాల పోచంపల్లి నక్కల ఒర్రెకు రూ.46 లక్షల నిధులు
- మీ ఎమ్మెల్యే, మీరు కమిషన్లు పంచుకున్న రోజులు మరిచిపోయారా
- అభివృద్ధి పై డా,, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చర్చకు రావాలి
- బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకుల సవాల్

శ్రీరాంపూర్, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో జరిగిన పత్రికా సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గజనవేన సదయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇరవై నెలల అధికారంలో, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మండల కేంద్రానికి జరిగిన అభివృద్ధిని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా చర్చించేందుకు సవాల్ విసిరారు. ఎమ్మెల్యే విజ్జన్న మల్యాలపోచంపల్లి నక్కల వాగుపై 46 లక్షల నిధులు మంజూరు చేసి, మరిన్ని నిధులు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హయాంలో మానేరు ఇసుక, పందిళ్ల చెరువు మట్టి, రైతుల ధాన్యంలో కోతలు, చెక్ డ్యామ్‌లు కుప్పకూలిన విషయాలను ప్రస్తావిస్తూ, కమిషన్లు పంచుకున్న రోజులు గుర్తులేదా అని ఎద్దేవా చేశారు. ఇటీవల ఓ ప్రజాప్రతినిధి కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నించిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే విజ్జన్న 100 కోట్లకు పైగా నిధులతో మండలాన్ని అభివృద్ధి చేశారని, తప్పుడు ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, యూత్ మండల అధ్యక్షుడు శివరామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు పోన్నమనేని దేవేందర్, సతీష్, రామచంద్రం, రవి, విద్యాసాగర్ రెడ్డి, రమేష్, మల్లారెడ్డి, సంజీవరెడ్డి, నగేష్, రాజిరెడ్డి, శ్రీకాంత్, దయాకర్ రావు పాల్గొన్నారు.

## బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు

- పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ



రంగారెడ్డి, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సందర్భంగా పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆచార, సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అని, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పుష్పాలను దేవతగా పూజించే అత్యంత పవిత్రమైన పర్వదినమని కొనియాడారు. ఎంగిలి పూలతో మొదలై, తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్వోసీని అందజేసిన పీఏసీ చైర్మన్

రంగారెడ్డి, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీకి చెందిన సత్తెనపల్లి షణ్ముఖ చారికి అత్యవసర వైద్య చికిత్సకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 1,30,000 రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ఎల్వోసీ మంజూరు పత్రాన్ని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ గౌరవ మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్‌తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలు అందించి, ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటోందని, అనారోగ్యానికి గురై ఆర్థిక స్థితి లేని నిరుపేదలు, అభాగ్యులకు అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు.వైద్య చికిత్సకు సహకారం అందించిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## పూజారి భాను శర్మకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన అంజయ్య యాదవ్

రంగారెడ్డి, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

షాద్‌నగర్: స్థానిక ప్రముఖ పూజారి భాను శర్మను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆదివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా చేతి గాయంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న భాను శర్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకొని, మళ్లీ భగవంతుని సేవలో పాల్గొనాలని అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. మారుతున్న కాలంలో అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ పరామర్శలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, నాయకులు రఘుపతి రెడ్డి, శివాజీ నాయక్, శివ ఎస్పీ పాల్గొన్నారు.



## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తల్లిదండ్రుల విగ్రహ ఆవిష్కరణ

రంగారెడ్డి, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ తల్లిదండ్రులు, తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వి. నారాయణ గౌడ్, వి. శాంతమ్మ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం శ్రీనివాస్ గౌడ్ నివాసంలో ఆదివారం ఘనంగా జరిగింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో శ్రీనివాస్ గౌడ్ స్వయంగా విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్, రాంమోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నక్కల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

రంగారెడ్డి, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నక్కల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు పట్టణంలోని వై.ఎల్.ఎన్. కాలనీలోని వారి నివాసంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకారుడు వెంకటేష్ గౌడ్ ఇలాంటి వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, రానున్న రోజుల్లో రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలని నవీన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం కన్వీనర్ పినపాక ప్రభాకర్, మాజీ కౌన్సిలర్లు మీనా నందీశ్వర్, మాధురి నందకిషోర్, ఈశ్వర్ రాజు, కానుగ అనంతయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్, మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, దినేష్ సాగర్, జయంత్ రెడ్డి, నక్కల అజయ్, సంతోష్ యాదవ్, రఘు నందన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధు, సుధీర్, గోపాల్ గౌడ్, నరేష్, అశోక్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు

- జమ్మికుంట పద్మశాలి సంఘం

జమ్మికుంట, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్‌లో తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పూలమాలలు వేసి బాపూజీ సేవలను స్మరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బాపూజీ పోరాట యోధుడు, త్యాగశీలి, మానవతావాది, ఆదర్శవాదిగా తెలంగాణ సాధనకు, చేనేతల అభ్యున్నతికి అవిరళ కృషి చేశారని కొనియాడారు. నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి, నిజాం వ్యతిరేక పోరాటంతో పాటు మూడు తరాల ఉద్యమాల్లో పాల్గొని, బడుగు, బలహీన వర్గాల కోసం శ్రమించారని, అన్ని వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్రం కోసం నడిపించారని తెలిపారు. పదవులను కాదని, సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన బాపూజీ చేనేత వృత్తి కాపాడటానికి, పద్మశాలిలను సంఘటితం చేస్తూ అనేక విధానాలు అమలు చేశారని పేర్కొన్నారు. జమ్మికుంటలో బాపూజీ విగ్రహం ఏర్పాటు కోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు అరుకాల వీరేశలింగం, ఉడుత రమేష్, కొడం డా. వీరస్వామి, సిరిమల్లె జయేంద్ర, గాజంగి వీరన్న, ఒళ్ళల రవీందర్, బోగ శ్రీనివాస్, గుట్ల మల్లికార్జున, కొండ రమేష్, గాజంగి వెంకన్న, వలస గణేష్, చందనాల జయరాములు తదితరులు పాల్గొన్నారు.





## తీరొక్కపువ్వు.. బతుకమ్మగా మారి!

- ఇబ్రహీంపట్నం డిగ్రీ కాలేజ్‌లో ఘనంగా ఉత్సవాలు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన సాహిత్య, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర పండుగ "బతుకమ్మ ఉత్సవాలు" ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు రంగురంగుల బతుకమ్మలను తయారు చేసి, సమీపంలోని చెరువులో నిమజ్జనం చేసి అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. ఎస్. రాధిక మాట్లాడుతూ, "తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని" కోరుకున్నారు. సాహిత్య, సాంస్కృతిక విభాగ కన్వీనర్, తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని బతుకమ్మ పండుగ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ, బతుకమ్మ పాటలతో అందరినీ అలరించారు. గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను ఆయన వివరించారు. అందంగా తయారు చేసిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేశ్, అధ్యాపకులు శ్రీకృష్ణ, డీవీ రావు, డీ.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ, డాక్టర్ రవి కుమార్, నరేందర్ రెడ్డి, డాక్టర్ వీరారెడ్డి, డాక్టర్ నర్సింగరావు, డాక్టర్ రమేశ్, హుదయరాజు, పవన్ సురేశ్, మాధవి, డాక్టర్ రచన, డాక్టర్ నీలిమ, డాక్టర్ శంకర్ ప్రసాద్, వంశీ, గణేశ్, సాయి, సునీత తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ దేవాలయంలో స్వచ్ఛ భారత్

- సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో బీజేపీ

ఐటింక్లయిన్ కాలనీ, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

కాలనీలో "స్వచ్ఛ భారత్" కార్యక్రమాన్ని బీజేపీ నేతలు నిర్వహించారు. స్థానిక విశ్వకర్మ దేవాలయం ఆవరణలో పట్టణ బీజేపీ కార్యకర్తలు ఆదివారం పరిసరాల పరిశుభ్రత (స్వచ్ భారత్) కార్యక్రమాన్ని చేపట్టారు. సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, బీజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం ఆలయ ప్రాంగణంలోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ప్రాంగణంలోని పిచ్చిమొక్కలను తొలగించి, శుభ్రపరిచారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న కోమల్ల మహేష్, సేవా పక్షం రామగుండం అసెంబ్లీ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో 90 మిలియన్ల మరుగుదొడ్లను నిర్మించామని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్‌ను దేశవ్యాప్తంగా కొనసాగించే మంచి సంకల్పంతో ప్రధాని నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు, మారేపల్లి శ్రీను, మండలం ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్, గంధం శంకర్, చెట్టిపల్లి నాగేందర్, దూడపాక కుమార్, ఆకుల అఖిల్, ధనుష్,రాజిరెడ్డి,ముత్యాల బాలయ్య,రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



## నష్టపోతున్న చిన్న, సన్నకారు రైతులు

- ట్రిపుల్ ఆర్ నిర్మాణంపై సీపీఎం ఆందోళన

జమ్మికుంట, సెప్టెంబర్21(డిడీ9 వార్త ):

ఫరూక్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి, చించోడు, భీమారం, ఉప్పరిగడ్డ తండాలో ట్రిపుల్ ఆర్ (రీజినల్ రింగ్ రోడ్) నిర్మాణం కోసం సర్వే చేసిన ప్రాంతాన్ని సీపీఎం నాయకులు ఆదివారం రైతులతో కలిసి సందర్శించారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎన్. రాజు, కార్యవర్గ సభ్యుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ, వ్యవసాయ భూములపై రోడ్డు మార్కింగ్ మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో 472 సర్వే నంబర్ల ప్రకారం సర్వే జరిగినప్పటికీ, కొత్తగా 486499, 504689 సర్వే నంబర్లలో రోడ్డు నిర్మాణం చేపట్టడం సరికాదని, ఇది 300 మంది చిన్న రైతులను ఆటంకపరుస్తుందని, 300 ఎకరాల భూమి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాత అలైన్‌మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణం జరగాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. షాద్‌నగర్, కేశంపేట, కొందుర్గు మండలాల్లోని గ్రామాల్లో పాత మార్కింగ్ ప్రకారం నిర్మాణం జరపాలని కోరారు. కార్యక్రమంలో రైతులు సుదర్శన్ రెడ్డి, వెంకటయ్య, చంద్రకాంత్, రజనీకాంత్, శ్రీధర్ నాయక్, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మెడిటేషన్‌తో ఈ సమస్యలు మటుమాయం

**మెడిటేషన్‌తో ఎన్నో లాభాలు ఉన్నాయి. ఈ విషయం అందరికీ తెలిసిందే. ప్రతి రోజూ కొంతసేపు మెడిటేషన్ చేయడం ద్వారా శారీరిక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. కానీ చాలా మందికి రోజూ ఉదయాన్ని మెడిటేషన్ చేసే సమయం కూడా ఉండదు. వారిని అడిగితే గంటల తరబడి మెడిటేషన్ చేసే సమయం లేదని చెప్పేస్తారు. కానీ మెడిటేషన్ ప్రతి రోజూ గంటల తరబడి చేయాల్సిన అవసరం లేదని, ఐదు నిమిషాలు చేయడం ద్వారా కూడా అనేక ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెప్తున్నారు. మెడిటేషన్ అనేది యోగాలోని ఒక శక్తివంతమైన అభ్యాసం, దీని ద్వారా మనస్సును నియంత్రించవచ్చు. అదే సమయంలో, మెడిటేషన్ ద్వారా మీరు మొత్తం శరీరంపై నియంత్రణను పొందవచ్చు. సాధారణంగా, ప్రజలు కనీసం 15 నిమిషాల పాటు మెడిటేషన్ చేయాలి, కానీ ప్రస్తుత బిజీ లైఫ్‌స్టైల్‌లో మీ కోసం మీరు అంత సమయం కేటాయించుకోవడం కూడా చాలా కష్టం. అయినప్పటికీ, మీరు మెడిటేషన్ కోసం ఒక 5 నిమిషాల సమయం కేటాయించినా కూడా అనేక ప్రయోజనాలను పొందవచ్చు. ఇంతకీ ప్రతి రోజూ 5 నిమిషాలు మెడిటేషన్ చేయడం ద్వారా ఏయే సమస్యలకు చెక్ పెట్టొచ్చో తెలుసా..**

### ప్రశాంతమైన నిద్ర

మెడిటేషన్ ద్వారా నిద్రించే ముందు మనస్సును శాంతింప చేయవచ్చు. అంతేకాకుండా, మెడిటేషన్ నిద్ర నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది.

### సాఫీగా జీర్ణక్రియ

ఒత్తిడి ప్రభావం నేరుగా జీర్ణవ్యవస్థపై ఉంటుంది. ఒత్తిడి కారణంగా వాపు, యాసిడ్ రియాక్షన్, పేగుల్లో పుండ్లు, ఆహారం వల్ల అలర్జీలు కూడా కలగవచ్చు. మీరు మెడిటేషన్ చేసినప్పుడు, శరీరం రిలాక్స్ అవుతుంది. దీని వల్ల విరేచనాలు, మలబద్ధకం లక్షణాలలో గణనీయమైన మార్పు కనిపిస్తుంది.

### బ్లడ్ ప్రెషర్ (బీపీ)

అనేక అధ్యయనాలు మెడిటేషన్ బ్లడ్ ప్రెషర్‌ను తగ్గించే మందుల మాదిరిగా పనిచేస్తుందని కనుగొన్నాయి. మెడిటేషన్ చేయడం వల్ల శరీరం ఒత్తిడి హార్మోన్లకు తక్కువగా స్పందిస్తుంది. ఇది బ్లడ్ ప్రెషర్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

### ఒత్తిడి తగ్గుతుంది

చాలా మంది భవిష్యత్తు గురించి ఆందోళన, పదేపదే ఒకే విషయం గురించి ఆందోళన చెందుతూ ఉంటారు. అటువంటి వారు మెడిటేషన్ చేస్తే, మీలో కలిగే గందరగోళ ఆలోచనల నుంచి, మిమ్మల్ని మీరు వేరు చేసుకోగలుగుతారు. ప్రస్తుత క్షణంపై దృష్టి పెట్టడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

### పనిపై ఫోకస్

ఒక అధ్యయనంలో, మెడిటేషన్ బోరింగ్ పనులపై దృష్టి పెట్టడాన్ని అడ్డుకుంటుందని తేలింది. అంతేకాకుండా, మెడిటేషన్ చేసేవారు సులభంగా మెమొరీలను గుర్తుంచుకోగలుగుతారు. అంతేకాకుండా నిర్ణయాలను సమర్థవంతంగా తీసుకోగలుగుతారు.

### మెడిటేషన్ చేయాలంటే ఈ విషయాలు పాటించాల్సిందే..

యోగా చేయాలనుకుంటున్న మీరు ఆత్మస్థితిలో ఉండటానికి మంచి ప్రదేశం ఎంచుకోండి. మౌనంగా ఉండే స్థలం, లేదా మీకు ఇష్టం అయిన పరికరాలు (మీ దృష్టిని కేంద్రీకృతం చేసుకునేందుకు కొవ్వొత్తులు, కౌంట్ డౌన్ శాండ్) కూడా ఉపయోగకరమైనవనే చెప్పాలి.

### దీర్ఘ శ్వాస


మీ శ్వాసపై దృష్టి పెట్టడం ప్రారంభించండి. గాఢమైన, దీర్ఘమైన శ్వాసలు తీసుకుంటూ, ప్రతి శ్వాస తీసుకునేటప్పుడు, వదిలేటప్పుడు శాంతంగా ఉండేందుకు ప్రయత్నించండి.

### మనస్సు నిలిపివేయండి

ఎటువంటి ఆలోచనలకు కూడా అనుమతించకుండా, ప్రస్తుతమున్న క్షణంలో ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించండి.

### వర్క్ అవుట్ చేస్తూ ఉండండి

ప్రతి రోజు 5 నిమిషాల పాటు చేయాలనుకుంటున్న మెడిటేషన్‌ను క్రమంగా పెంచుకునేందుకు ప్రయత్నించండి. ఒక 10 నిమిషాలకు ఆ తర్వాత 15 నిమిషాల వరకూ పెంచుకోవచ్చు.



# చర్మం మెరిసిపోవాలా.. ఇవి వాడండి..



వాతావరణంలో చిన్న మార్పు వచ్చినా ముందుగా దెబ్బతినేది మన చర్మమే. చలి పెరిగితే పొడిబారిపోవడం, పగుళ్లు రావడం జరుగుతుంటాయి. అదే విధంగా ఎండలు పెరిగే దద్దుర్లు, వెంటనే కమిలిపోయినట్లు కావడం వంటి సమస్యలు వస్తుంటాయి. అందుకే కాలం ఏదైనా చర్మ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. చర్మ సమస్యలతో ఇబ్బంది పడే వారు.. చర్మ ఆరోగ్యం కోసం అనేక రకాల స్కిన్ కేర్ ప్రొడక్ట్‌స్‌ను వినియోగిస్తుంటారు. ఒక్కోసారి అవి వికటించి ర్యాషెస్ రావడం, దద్దుర్లు రావడం, ఎర్రటి మచ్చలు ఏర్పడటం వంటివి జరుగుతుంటాయి. దీంతో స్కిన్ కేర్ ప్రొడక్ట్స్ వాడాలన్న కొందరు ఇబ్బంది పడుతుంటారు. అలా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే హోమ్ రెమెడీస్ పాటించడం మంచిదని సౌందర్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ హోం రెమెడీస్ వాడటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఈ రెమెడీస్ తయారు చేసుకోవడం చాలా సులభం. అంతేకాకుండా ఇవి ఇచ్చే ఫలితాలను చూస్తే.. మరోసారి బ్యూటీ ప్రొడక్ట్స్ జోలికి కూడా వెళ్లరని నిపుణులు అంటున్నారు. మరి అవేంటో ఒకసారి తెలుసుకుందామా..

### శనగపిండి, మీగడ:

ఒక బౌల్‌లో నాలుగు చెంచాల శనగపిండి, నాలుగు చెంచాల మీగడ వేసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని మొఖం, చేతులు, కాళ్లు, పాదాలకు బాగా పట్టించాలి. అది ఆరిపోయే వరకు ఉంచి ఆ తర్వాత స్నానం చేసేయాలి. ఇలా చేయడం ద్వారా అనేక ప్రయోజనాలు పొందవచ్చు. మీగడ, శనగమిండి రెండూ కూడా మృత కణాలను తొలగించడంలో కీలకంగా పనిచేస్తాయి. మృతకణాలు పోవడం ద్వారా చర్మానికి మరింత తేమ లభిస్తుంది. దాని వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.

### శనగపిండి, వేజలిన్:

ఒక చెంచా వేజలిన్ తీసుకుని అందులో ఒక చెంచా శనగపిండి వేసుకుని బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని శరీరానికి బాగా పట్టించి 1530 నిమిషాల తర్వాత బాగా రుద్ది కడిగేయాలి. ఇలా చేయడం ద్వారా శనగపిండి.. మన మృతకణాలను తొలగిస్తుంది. వేజలిన్.. తేమను పెంచుతుంది. తద్వారా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అయితే వేజలిన్ స్థానంలో మరేదైన మాయిస్చరైజింగ్ క్రీమ్‌ను కూడా కలుపుకోవచ్చని నిపుణులు చెప్తున్నారు.

### మీగడ, తేనె:

ఈ రెండు సమపాలలో తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని కాళ్లు, చేతులు, మొఖానికి బాగా పట్టించాలి. ఒక అరగంట తర్వాత బాగా రుద్ది కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మం తన సహజమైన మెరుపును పొందడంతో పాటు ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా తరచుగా చేయడం ద్వారా అనేక రకాల చర్మ సమస్యల నుంచి బయటపడొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

### మొఖానికి మీగడ రాయడం వల్లే కలిగే ప్రయోజనాలు:

మీగడ.. చర్మానికి తేమను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. చర్మ ఆరోగ్యానికి మీగడ అనేది సూపర్ మెడిసిన్‌లా పనిచేస్తుంది. చర్మ సహజ మెరుపును చెక్కుచెదరకుండా చేస్తుంది. మన చర్మం సాగే గుణాన్ని కూడా మీగడ పునరుద్ధరిస్తుంది. కాబట్టి మీగడను వాడటం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. వీటితో పాటుగా మీగడ రాయడం ద్వారా అనేక అలెర్జీల నుంచి మన చర్మాన్ని కాపాడుతుంది. ముఖ్యంగా దురద, దద్దుర్లు వంటి వాటి నుంచి ఉపశమనం అందిస్తుంది.



# సంచలనం సృష్టిస్తున్న మిరాయ్

సూపర్ హీరో తేజ సజ్జా చైల్డ్ ఆర్టిస్ట్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక పలు చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గానూ నటించి మెప్పించాడు. 'హనుమాన్' సినిమాతో సూపర్ హిట్ సాధించి వరల్డ్ వైడ్‌గా ఊహించని క్రేజ్‌ను రాబట్టుకున్నాడు. అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలను మించి పోయేలా ఉన్నాడు అనడంలో అతిశయోక్తి లేదు. ఇక ఇటీవల 'మిరాయ్'చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆయన బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. కార్తీక్ ఘట్టమనేనిడైరెక్ట్ చేసిన ఈ సినిమా సెప్టెంబర్ 12వ తేదీ రిలీజ్ అయింది. మొదటి ఆట నుంచి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న ఈ సినిమా సెకండ్ వీక్‌లో కూడా హౌస్ ఫుల్స్ తో సూపర్ కలెక్షన్స్ తో దూసుకు పోతోంది.

అన్ని భాషల్లో భారీ కలెక్షన్లు రాబడుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ సినిమాలో రితిక నాయక్, మంచు మనోజ్, జగపతి బాబు, శ్రియ కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే 100 కోట్ల మార్క్ క్రాస్ చేసిన ఈ సినిమా 200 కోట్ల మార్కు దిశగా పరుగులు పెడుతోంది. తేజ సజ్జా కెరీర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా నిలవనుంది మిరాయ్. తాజాగా ఈ సినిమా అమెరికాలో 2.5 మిలియన్ డాలర్స్ మార్క్ క్రాస్ చేసింది. అమెరికాలో ప్రభాస్, ఎన్టీఆర్ తర్వాత ఇలాంటి రికార్డు ఉన్న హీరోగా తేజ సజ్జా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఎన్నో సినిమాల తర్వాత ఎన్టీఆర్, ప్రభాస్ అలాంటి ఫీట్ సాధిస్తే, తేజా సజ్జా మాత్రం అతి తక్కువ సమయంలో .. తన సినీ కెరీర్ స్టార్టింగ్‌లోనే అలాంటి ఫీట్ సాధించి పాపులారిటీ పెంచుకున్నాడు.



# 'రౌడీ జనార్ధన్' మూవీలో విలన్‌గా ఆ స్టార్ హీరో..

వరుస ఫ్లాప్స్ తర్వాత 'రౌడీ జనార్ధన్' అనే పవర్ ఫుల్ అండ్ పర్ఫెక్ట్ టైటిల్‌తో వచ్చేస్తున్నాడు రౌడీ హీరో విజయ్ దేవరకొండ. రవికిరణ్ కోలా డైరెక్షన్‌లో రాబోతున్న ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తుంది. దిల్ రాజు నిర్మిస్తున్నాడు. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందబోతున్న ఈ మూవీ కోసం మేకర్స్ చాలా పెద్ద ప్లానింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఈ రియల్ మాస్ ఎంటర్‌టైనర్ చిత్రం కోసం విలన్ క్యారెక్టర్‌లో ఓ స్టార్ హీరోను దింపే ప్రయత్నంలో ఉన్నారట చిత్ర బృందం.

సినీ ఇండస్ట్రీలో యాంగ్రీ మ్యాన్‌గా రాణిస్తున్న సీనియర్ నటుడు రాజశేఖర్‌ను విలన్ పాత్ర కోసం సంప్రదించగా.. కథ నచ్చడంతో ఆయన కూడా ఓకే చెప్పేసినట్లు తెలుస్తుంది. అయితే.. దీనిపై ఇంకా అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానప్పటికీ సీరియస్ రోల్స్‌లో రాజశేఖర్ అదరగొట్టేస్తారు కాబట్టి.. విజయ్ దేవరకొండ 'రౌడీ జానర్ధన్'కు ఇది పర్ఫెక్ట్ సెలక్షన్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు విజయ్ ఫ్యాన్స్. కాగా.. ఈ సినిమా దసరా స్పెషల్‌గా అక్టోబర్ 2 నుంచి సెట్స్ మీదకు వెళ్లనున్నట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తుంది.



# అతన్ని నేను మర్చిపోలేకపోతున్నా..



యంగ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస చిత్రాలు చేస్తోంది. అమ్మడు పలు హిట్స్ తన ఖాతాలో వేసుకుంటూ తన క్రేజ్‌ను పెంచుకుంటోంది. ఇక ఇటీవల అనుపమ 'కిష్కింధపురి'సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ హారర్ థ్రిల్లర్‌గా వచ్చి బాక్సాఫీసు వద్ద సూపర్ హిట్‌గా నిలవడంతో పాటు థియేటర్స్‌లో దూసుకుపోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనుపమ ఎమోషనల్ కామెంట్స్ చేసింది. "నా ఫ్రెండ్‌తో నేను గత కొద్ది కాలంగా మాట్లాడలేదు. చిన్న మనస్పర్థలు రావడంతో దూరం అయ్యాను.

అతని మెసేజ్‌లకు కూడా రిప్లై ఇవ్వలేదు. చాలా రోజుల తర్వాత ఇటీవల నన్ను చూశాడట నాకు మెసేజ్ చేశాడు. నేను చూసినా రిప్లై ఇవ్వలేదు. కానీ రెండు రోజుల తర్వాత అతను అనూహ్యంగా చనిపోయాడు అని తెలిసింది. ఈ విషయం తెలుసుకుని షాక్ అయ్యాను. దీంతో ఒకే ఒక్క విషయం అర్థం చేసుకున్నాను. మనలను ప్రేమించే వారితో వచ్చిన చిన్న విరోధాల కూడా జీవితంలో తీవ్ర బాధలను సృష్టించగలవని తెలిసొచ్చింది. నా జీవితంలో ఈ సంఘటనను మర్చిపోలేను కావచ్చు. ఇప్పటికీ అతని జ్ఞాపకాలను తలుచుకొని బాధపడుతుంటాను. మనం స్నేహాలను గౌరవంతో నడిపితే మనసులోని బాధలు తగ్గుతాయి" అని చెప్పుకొచ్చింది. ఇక ఈ అమ్మడు సినిమాల విషయానికొస్తే.. త్వరలోనే 'బైసన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ సరసన నటిస్తోంది.

# ఓటీటీలోకి 'కొత్తలోక'.. స్పందించిన దుల్కర్ సల్మాన్

థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న 'కొత్తలోక' త్వరలోనే ఓటీటీలోకి రానుందన్న వార్తలపై దుల్కర్ సల్మాన్ స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ఆ ప్రచారాన్ని ఖండించారు. రూమర్స్‌ను నమ్మొద్దని, అధికారిక ప్రకటనల కోసం వేచి చూడమని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు. ఓ ప్రముఖ ఓటీటీలో 'కొత్తలోక' ఈ నెలాఖరి నుంచి స్ట్రీమింగ్ అవుతుందని పలు సినీ వెబ్‌సైట్లు కథనాలు రాశాయి.

కల్యాణ్ ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో దర్శకుడు డొమినిక్ అరుణ్ తెరకెక్కించిన ఫాంటసీ మూవీ ఇది. ఈ సినిమాని దుల్కర్ నిర్మించిన సంగతి తెలిసిందే. ఆగస్టు 28న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బడ్జెట్ రూ.30 కోట్లు. ఈ సినిమా ఇప్పటి వరకూ దాదాపు రూ.270 కోట్లు (గ్రాస్) వసూలు చేసింది. అత్యధిక కలెక్షన్లు చేసిన మలయాళ సినిమాగా రికార్డు సృష్టించింది. ఓ లేడీ ఓరియెంటెడ్ మూవీ ఈ ఘనత సాధించడం అరుదు. అత్యధిక వసూలు చేసిన మలయాళ చిత్రాల జాబితాలో మోహన్‌లాల్ 'ఎల్ 2: ఎంపురాన్' రెండో స్థానంలో ఉంది.



